ఘనంగా గణిత దినోత్సవం

పాలమూరు : గణిత అధ్యాపకులను సన్మానిస్తున్న కళాశాల బృందం

పాలమూరు, డిసెంబర్ 22 : శ్రీనివాస రామానుజన్ జయంతిని జిల్లా కేంద్రంలోని వాగ్దేవి జూనియర్ కళాశాలలో శుక్రవారం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత శాస్త్ర అధ్యాపకులను యాజమాన్యం శాలువా, మెమెంటోతో ఘనంగా సన్మానించారు. ఈ సందర్భంగా కళాశాల కరస్పాండెంట్ వెంకట్‌రెడ్డి మాట్లాడుతూ గణితం నాగరికతకు అద్దంలాంటిదన్నారు. భారతదేశ ఖ్యాతిని ప్రపంచ దేశాలకు చాటిన గొప్ప గణిత మేధావి శ్రీనివాస రామానుజన్ అన్నారు. కార్యక్రమంలో ప్రిన్సిపల్ గీతాదేవి, ఐఐటీ నీట్ అకాడమీ ఇన్‌చార్జి పావని, వైస్ ప్రిన్సిపల్ జ్యోతినందన్‌రెడ్డి, యాజమాన్య సభ్యులు కోట్ల శివకుమార్, రాఘవేంద్రరావు, సతీశ్‌రెడ్డి, అధ్యాపకులు, విద్యార్థులు పాల్గొన్నారు.

పీయూలో..

పాలమూరు విశ్వవిద్యాలయంలో శుక్రవారం జాతీయ గణితశాస్త్ర దినోత్సవం సందర్భంగా పీయూ గణితశాస్త్ర విభాగం ఆధ్వర్యంలో వేడుకలు ఘనంగా నిర్వహించా రు. ముఖ్య అతిథిగా రిజిస్ట్రార్ గిరిజామంగతాయారు హాజరయ్యారు. గణితం ప్రాముఖ్యతను విద్యార్థులకు వివరించారు. అనంతరం ఆమెను పీయూ గణిత అధ్యాపకులు శాలువాతో సన్మానించారు. కార్యక్రమంలో విద్యార్థులు పాల్గొన్నారు.

మరికల్‌లో..

మరికల్, డిసెంబర్ 22 : గణిత శాస్త్రవేత్త రామానుజన్ జయంతిని పురస్కరించుకొని శుక్రవారం మండలంలోని భారతి ఉన్నత పాఠశాలలో విద్యార్థులు గణిత దినోత్సవాన్ని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా విద్యార్థులు కూడిక, తీసివేత వంటి గుర్తుల ఆకారంలో కూర్చుని ఆకట్టుకున్నారు. కార్యక్రమంలో ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

పాఠశాలల్లో క్విజ్ పోటీలు

జడ్చర్లటౌన్, డిసెంబర్ 22 : పట్టణంలోని పలు పాఠశాలల్లో శుక్రవారం గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాసరామానుజన్ జయంతిని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయా పాఠశాలల్లో గణితంపై క్విజ్ పోటీలను నిర్వహించారు. బాదేపల్లి బాలుర జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థులకు మండలస్థాయి వ్యాసరచన, ఉపన్యాస, క్విజ్ పోటీ, గణిత క్రీడలు, సాంస్కృతిక కార్యక్రమాలను నిర్వహించి పోటీల్లో గెలుపొందిన విజేతలకు బహుమతులను అందజేశారు. అదేవిధంగా సంస్కార పాఠశాలలో విద్యార్థులతో గణిత శాస్త్ర క్రీడలను నిర్వహించారు. స్థానిక స్వామినారాయణ్ గురుకుల్ పాఠశాలలో శ్రీనివాస రామానుజన్ జయంతి నిర్వహించారు. ఆయన చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. గణితశాస్త్ర ప్రాముఖ్యతను గురించి వివరించారు. వేర్వేరు కార్యక్రమాల్లో హెచ్‌ఎంలు, ఉపాధ్యాయులు, విద్యార్థులు ఉన్నారు.

రాజాపూర్‌లో..

రాజాపూర్, డిసెంబర్ 22 : గణిత దినోత్సవం పురస్కరించుకొని శుక్రవారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాలలో రామానుజన్ జయంతిని నిర్వహించారు. ఈ సందర్భంగా గణిత పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. అనంతరం ఉపాధ్యాయులను సన్మానించారు. గణితంపై విద్యార్థులకు క్విజ్ పోటీలను నిర్వహించి బహుమతులు అందజేశారు. కార్యక్రమంలో హెచ్‌ఎం అనంద్‌కుమార్, ఉపాధ్యాయులు పాల్గొన్నారు.

కౌకుంట్ల, చిన్నచింతకుంటల్లో..

దేవరకద్ర రూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 22 : శ్రీనివాస రామానుజన్ జయంతి సందర్భంగా శుక్రవారం కౌకుంట్ల, చిన్నచింతకుంట మండలాల్లోని జిల్లా పరిషత్, ప్రాథమిక పాఠశాలల ఉపాధ్యాయులు, విద్యార్థులు జాతీయ గణితశాస్త్ర దినోత్సవాన్ని పురస్కరించుకొని ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో ప్రధానోపాధ్యాయులు పాల్గొన్నారు.

జడ్చర్లటౌన్ : క్విజ్ పోటీల్లో గెలుపొందిన విద్యార్థులు

రాజాపూర్‌లో శ్రీనివాస రామానుజన్ జయంతి వేడుకలు

పీయూ పీజీ కోర్సు ఫీజు తగ్గించాలి

పాలమూరు, డిసెంబర్ 22 : పాలమూరు విశ్వవిద్యాలయ పీజీ కోర్సుల ఫీజు తగ్గించాలని శుక్రవారం స్వేరో స్టూడెంట్ యూనియన్ నాయకులు యూనివర్సిటీ మెయిన్ గేట్ వద్ద నిరసన వ్యక్తంచేశారు. దీనిని గమనించిన పీయూ రిజిస్ట్రార్ గిరిజా మంగతాయారుకు వినతిపత్రం అందజేశారు. ఈ సందర్భంగా ప్రెసిడెంట్ సురేందర్ మాట్లాడుతూ ఇష్టానుసారంగా యూనివర్సిటీ అధికారులు ఫీజు రీయింబర్స్‌మెంట్ పాటు సైన్స్, ఎంబీఏ, ఎంసీఏ విద్యార్థులకు 11,800, ఆర్ట్స్ విద్యార్థులకు 2,800, ఏడాదికి స్పెషల్ ఫీజు పేరిట 1,800 అందరి నుంచి వసూలు చేస్తున్నారని చెప్పారు. అదేవిధంగా ఆర్ట్స్ గవర్నమెంట్ యూనివర్సిటీలో ప్రతి పేద విద్యార్థికి భారంగా ఉందని, దీన్ని దృష్టిలో ఉంచుకుని ఉచిత విద్య అందించాలని రిజిస్ట్రార్‌ను కోరారు. కార్యక్రమంలో స్వేరో యూనియన్ సభ్యులు శ్రావణి, భద్రు, వారి, నవీన్, జగదీశ్, మౌనిక తదితరులు పాల్గొన్నారు.

శాసనసభ స్పీకర్‌ను కలిసిన పీయూ ఉపకులపతి

పాలమూరు, డిసెంబర్ 22: తెలంగాణ రాష్ట్ర శాసనసభ తొలిదళిత స్పీకర్‌గా బాధ్యతలు స్వీకరించిన గడ్డం ప్రసాద్‌కుమార్‌ను పాలమూరు విశ్వవిద్యాలయ ఉపకులపతి ప్రొఫెసర్ ఎల్.బీ.లక్ష్మీకాంత్‌రాథోడ్ శుక్రవారం మర్యాద పూర్వకంగా కలిశారు. పుష్పగుచ్ఛం అందజేసి శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ విద్యారంగానికి తోడ్పడాలని కోరారు.

పదిలో మెరుగైన ర్యాంకులు సాధించాలి

- డీఈవో రవీందర్

కోయిలకొండ, డిసెంబర్ 22: పదో తరగతిలో విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించేందుకు ఉపాధ్యాయులు ప్రత్యేక చొరవ చూపాలని డీఈవో రవీందర్ సూచించారు. శుక్రవారం మండలంలోని పారుపల్లి, కోయిలకొండ ఉన్నత పాఠశాలను తనిఖీ చేశారు. పదో తరగతి విద్యార్థుల పాఠ్యాంశాల గురించి అడిగి తెలుసుకొన్నారు. ఈ సందర్భంగా పాఠశాలలో ఏర్పాటు చేసిన గణిత దినోత్సవంలో పాల్గొని గణితశాస్త్ర పితామహుడు శ్రీనివాస రామానుజన్ చిత్రపటానికి పూలమాల వేసి నివాళులర్పించారు. కార్యక్రమంలో హెచ్‌ఎం వెంకట్‌జీ ఉపాధ్యాయులు శంకరయ్య, రాములు తదితరులు పాల్గొన్నారు.

వివరాలు నమోదు చేయాలి

కోయిలకొండ, డిసెంబర్ 22: మండలంలోని గ్రామ పంచాయతీలో అభివృద్ధి పనుల కోసం ఖర్చు చేసిన వివరాలు రికార్డుల్లో నమోదు చేయాలని ఎంపీడీవో జయరాం సూచించారు. శుక్రవారం మండలంలోని అంకిళ్ల, అయ్యవారిపల్లి, చందాపూర్ పంచాయతీలను సందర్శించి రికార్డులను పరిశీలించారు. నిధుల వ్యయం నమోదులో తప్పులు ఉంటే చర్యలు తీసుకుంటామని హెచ్చరించారు. అనంతరం గ్రామ పంచాయతీలో నర్సరీలు, ఉపాధి పనులపై సమీక్షించారు. కార్యక్రమంలో ఏపీవో నర్సయ్య తదితరులు పాల్గొన్నారు.

పీవీ రావుకు ఘన నివాళి

మహబూబ్‌నగర్ అర్బన్, డిసెంబర్ 22 : మాలమహానాడు వ్యవస్థాపక అధ్యక్షుడు పీవీ రావు వర్ధంతిని శుక్రవారం పట్టణంలోని మాల మహానాడు కార్యాలయంలో ఆ సంఘం నాయకులతో కలిసి రాష్ట్ర అధ్యక్షుడు నర్సింహయ్య నిర్వహించారు. ఈ సందర్భంగా పీవీ రావు చిత్రపటానికి పూలమాల వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం మహనీయుడు పీవీ రావు సేవలను కొనియాడారు. కార్యక్రమంలో ఉమ్మడి జిల్లా అధ్యక్షుడు చెన్నకేశవులు, ఎంపీటీసీ రఘునాథ్, శ్యాంసుందర్, బాలకృష్ణయ్య, శివకుమార్, చెన్నయ్య పాల్గొన్నారు.

18 గొర్రెలు చోరీ

మిడ్జిల్, డిసెంబర్ 22 : 18 గొర్రెలను ఎత్తుకెళ్లిన ఘటన మండలంలోని వల్లబురావుపల్లిలో చోటుచేసుకున్నది. గ్రామానికి చెందిన రైతు పర్వతాలు గురువారం రాత్రి తన వ్యవసాయ పొలంలో గొర్రెల మందలో నుంచి గుర్తు తెలియని వ్యక్తులు 18 గొర్రెలను ఎత్తుకెళ్లినట్లు తెలిపారు. శుక్రవారం మిడ్జిల్ పోలీసు స్టేషన్‌లో గొర్రెలు చోరీపై ఫిర్యాదు చేయగా కేసు నమోదు దర్యాప్తు చేస్తున్నట్లు ఎస్సై శివనాగేశ్వర్ తెలిపారు.

సర్టిఫికెట్ల పంపిణీ

పాలమూరు, డిసెంబర్ 22: ఎంవీఎస్ డిగ్రీ కళాశాలలో అమెజాన్ వెబ్‌డెవలప్‌మెంట్ కోర్సు పూర్తి చేసుకున్న పీజీ విద్యార్థులకు శుక్రవారం సర్టిఫికెట్లు అందజేశారు. కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ పద్మావతి హాజరై అందించారు. అనంతరం మాట్లాడుతూ కళాశాల, మ్యూజిక్ బస్ ఫౌండేషన్ సంయుక్తంగా నిర్వహించిన ఈ కోర్సులో 48 మంది విద్యార్థులు కోర్సును పూర్తి చేసుకున్నారని తెలిపారు. వీరికి 2024 జనవరి 4న ఉద్యోగమేళా నిర్వహించనున్నట్లు తెలిపారు. కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ డాక్టర్ సత్యనారాయణగౌడ్, శివలీల, ప్లేస్‌మెంట్ కోఆర్డినేటర్ రంగసూర్యనారాయణ పాల్గొన్నారు.

రేపు క్రిస్మస్ వేడుకలు

పాలమూరు, డిసెంబర్ 22: ఈనెల 24వ తేదీన మహబూబ్‌నగర్ ఎంబీసీ చర్చి ప్రాంగణంలో క్రిస్మస్ వేడుకలు నిర్వహిస్తున్నట్లు క్రిస్టియన్స్ మైనార్టీ ఆర్గనైజేషన్ కమిటీ సభ్యులు దాసరి సుందర్, రాజేందర్ తెలిపారు. మధ్యాహ్నం 12:30గంటలకు నిర్వహించే ఈ వేడుకలకు ఎమ్మెల్యే యెన్నం శ్రీనివాస్‌రెడ్డి హాజరుకానున్నారని పేర్కొన్నారు.

బైక్‌పై శబరికి బయలుదేరిన అయ్యప్పభక్తుడు

బైక్‌పై బయలుదేరుతున్న భక్తుడు

జడ్చర్లటౌన్, డిసెంబర్ 22 : అయ్యప్పస్వామి దీక్షలో భాగంగా పట్టణానికి చెందిన బాలరాజు అనే అయ్యప్ప భక్తుడు ద్విచక్ర వాహనంపై శబరిమలైకు బయలుదేరారు. శుక్రవారం స్థానిక బంగారుమైసమ్మ ఆలయంలో అయ్యప్పభక్తుడు బాలరాజు ప్రత్యేక పూజలు నిర్వహించి బైక్‌పై శబరిమలైకు బయలుదేరారు. పట్టణప్రజలందరూ సుఖసంతోషంగా జీవనం గడపాలని కోరుతూ బైక్‌పై శబరిమలైకుబ యలుదేరినట్లు ఆయన చెప్పారు.

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Moula Ali S/o Sattar Sab, age 33 years, Occ: Business, R/o H.No.2-27, Bhuned Village, Maddur Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower,** Smt. Shaheen Begum W/o Moula Ali, age 29 years, Occ: House wife, R/o H.No.2-27, Bhuned Village, Maddur Mandal, Narayanpet Dist. **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Open residential plot bearing Plot No.72 (Part/North site), admeasuring 87.5 Sq.Yrds., out of Sy.No.948 situated at Baba Nagar Colony, Makthal Village Shivara of Makthal Mandal, Narayanpet Dist. which is bounded as under : **East:** 5ft Seri, later plot Plot No.73 & 74 **West:** Plot No.71, **North:** Plot No.62, **South:** Plot No.72 (Part/South site)

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Jeedi Venkatramulu S/o Jeedi Narayana, age 43 years, Occ: Business, R/o H.No.17-80/3, Maddur Vil. & Mndl., Narayanpet Dist., **Applicant/ Borrower,** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Residential house bearin H.No. 2-69/9, assessment No. 2819, NALA Proc. No.2300606502, situated in Sy.No.154/I/A2/1/1/1/1/1/1/1/2 admeasuring 176 sq.yrds., RCC Plinth area 1157 SFT., House Construction permission No.527/BP/2023, situated at Maddur Village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Owners open place **West:** Owners open place, **North:** Maddur to Nidjintha R&B Road, **South:** Sy.No.153.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Kukkalla Karamchand S/o K. Manikyappa, age 50 years, Occ: Business, R/o H.No.9-47/1, Metla Geri, Maddur Vil. & Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower,** Smt. Kukkala Uma Devi W/o Kukkalla Karamchand, age 48 years, Occ: Business, R/o H.No. 9-47/1, Metla Geri, Maddur Vil. & Mandal, Narayanpet Dist., **Co-Borrowers/ Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Shop bearing H.No.10-7/2, Assessment No.1780, admeasuring 120 Sq. Yrds., situated at Maddur Village Shivara of Maddur Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot of K. Gopal **West:** PWD Road, **North:** 10 Ft. Way, **South:** Plot of K. Vishwanath.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

బహిరంగ ప్రకటన

సమస్త ప్రజానీకానికి తెలియజేయునది ఏమనగా మా క్లయింట్ M/s శ్రీరాం ఫైనాన్స్ లిమిటెడ్ నారాయణపేట బ్రాంచ్ వారు Rakesh Gajji S/o Devappa Gajji, age 28 years, Occ: Business, R/o H.No.2-86, Hindupur Village, Krishna Mandal, Narayanpet Dist., **Applicant/ Borrower,** Rakesh Gajji S/o Devappa Gajji, age 28 years, Occ: Business, R/o H.No.2-86, Hindupur Village, Krishna Mandal, Narayanpet Dist., **Borrowrs/Prop. Holders** గారికి ఇచ్చు వ్యాపార లోన్ వ్యవహారాలలో తమ సొంత ఇల్లును తనఖా పెట్టుటకు అంగీకరించి నారు. కావున ఇట్టి ఆస్తిపై ఎవరికైనా ఆక్షేపణలు మరియు క్లెయిములు ఉన్న యెడల ఈ తేది నుండి 5 రోజులలో మా ఆఫీస్‌లో గాని లేదా మా క్లయింట్ ఆఫీస్‌లో గాని సంప్రదించగలరు.

SCHEDULE OF THE PROPERTY

Open Residential plots bearing Plot No.1/A & 28/A (Part of Plot No.1 & 28), admeasuring 90.27 Sq.yrds., out of Sy.No.293/a1/a situated at Susheela Bai Colony, Hindupur Village Shivara of Krishna Mandal, Narayanpet Dist., which is bounded as under : **East:** Plot No.1 & 28 **West:** 10 Ft. Road & Open Plot, **North:** BT Road from Hindupur to Railway Station, **South:** 10 Ft. Colony Road.

MALLIKARJUN B.A, LL.B., Advocate, 1-6-41/12, Satya Sai Colony, Narayanpet. Cell: 9440393742

క్రైం న్యూస్

చికిత్సపొందుతూ వ్యక్తి మృతి

భూత్పూర్, డిసెంబర్ 22: మండలంలోని వెల్కిచర్లకు చెందిన రాణిపేట వెంకటయ్య(50) జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ దవాఖానలో చికిత్సపొందుతూ శుక్రవారం మృతి చెందాడు. వెంకటయ్యకు భార్య, ఇద్దరు కుమారులు ఉన్నారు. వెల్కిచర్ల నుంచి భూత్పూర్ వైపు గురువారం బైక్‌పై వస్తుండగా కొత్తమొల్గర సమీపంలో గుర్తు తెలియని వాహనం ఢీకొట్టడంతో తీవ్రంగా గాయపడ్డాడు. చాలాసేపటి వరకు ఎవరూ గమనించకపోవడంతో తీవ్ర రక్తస్రావం అయ్యింది. అనంతరం బాటసారులు గమనించి జిల్లా దవాఖానకు తరలించారు.

భార్యతో గొడవపడి భర్త ఆత్మహత్య

నవాబ్‌పేట, డిసెంబర్ 22 : మండలంలోని కామారం గ్రామానికి చెందిన చిలుకల సూర్యనారాయణ(36) తన భార్యతో గొడవ పడి క్రిమిసంహారక మందు తాగి ఆత్మహత్య చేసుకున్నట్లు ఏఎస్సై ఆనంద్ తెలిపారు. ఏఎస్సై కథనం మేరకు ఈనెల 18వ తేదీన సూర్యనారాయణ, అతడి భార్య నాగరాణి గొడవపడినట్లు ఆయన తెలిపారు. దీంతో తీవ్ర మనస్తాపానికి గురైన అతడు తన ఇంట్లో ఉన్న పురుగుల మందు తాగి అపస్మారక స్థితిలో ఉండగా.. చికిత్స నిమిత్తం జిల్లా కేంద్రంలోని దవాఖానకు తరలించినట్లు తెలిపారు. అక్కడ చికి త్స పొందుతూ గురువారం ఉదయం సూర్యనారాయణ మృతి చెందినట్లు ఏఎస్సై ఆనంద్ తెలిపారు. భార్య నాగరాణి ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసి దర్యాప్తు జరుపుతున్నట్లు ఏఎస్సై వివరించారు.

రైలు ఢీకొని వ్యక్తి మృతి

దేవరకద్రరూరల్(కౌకుంట్ల), డిసెంబర్ 22 : గుర్తు తెలియని రైలు ఢీకొని ఓ వ్యక్తి మృతి చెందిన ఘటన కౌకుంట్ల మండల కేంద్రంలో శుక్రవారం చోటుచేసుకున్నది. రైల్వే ఎస్సై సయ్యద్ అక్బర్ కథనం మేరకు కౌకుంట్ల మండల కేంద్రానికి చెందిన ఉప్పరి వెంకటేశ్(45) తాపీ మేస్త్రీ పనులు చేస్తూ జీవనం సాగిస్తున్నాడు. కాగా గురువారం రాత్రి వెంకటేశ్ ఇంటి నుంచి వెళ్లి తిరిగి రాకపోవడంతో అతని కుటుంబ సభ్యులు గ్రామంలో వెతికారు. కౌకుంట్ల రైల్వే స్టేషన్ సమీపంలో ట్రాక్‌మెన్ గురువారం రాత్రి దాదాపు 11 గంటల సమయంలో పోల్ నెంబర్ 149 వద్ద రైలు పట్టాలపై మృతదేహాన్ని గమనించి రైల్వే స్టేషన్‌కు, రైల్వే పోలీసులకు సమాచారం తెలిపారు. వెంటనే తమ సిబ్బందితో ఘటనా స్థలానికి చేరుకొని విచారణ చేసి, వివరాలు సేకరించారు. కుటుంబ సభ్యుల ఫిర్యాదు మేరకు కేసు నమో దు చేసి, మృతదేహాన్ని పంచనామా నిమిత్తం జిల్లా దవాఖానకు తరలించి దర్యాప్తు నిర్వహిస్తున్నట్లు ఎస్సై తెలిపారు.

భూతగాదాల్లో వ్యక్తిపై దాడి : కేసు నమోదు

మహ్మదాబాద్, డిసెంబర్ 22 : గండీడ్ మండలంలోని చిన్నవార్వల్ గ్రామానికి చెందిన భాస్కర్‌రెడ్డిపై భూతగాదా విషయంలో అదే గ్రామానికి చెందిన గొల్ల హన్మంతు ఇంట్లోకెళ్లి నానా బూతులు తిట్టి దాడి చేయడంతో బాధితుని ఫిర్యాదు మేరకు కేసు నమోదు చేసినట్లు ఎస్సై సురేశ్ తెలిపారు.

సర్పంచ్‌పై చర్యలు తీసుకోవాలి

దేవరకద్ర, డిసెంబర్ 22 : గ్రామాభివృద్ధి కోసం ప్రభుత్వం గ్రామాలకు ట్రాక్టర్లను కేటాయిస్తే సర్పంచ్ తన సొంత పనులకు ఉపయోగించుకుంటున్నా ఘటన మండలంలో చోటుచేసుకున్నది. గ్రామస్తుల కథనం మేరకు మండలంలోని నార్లోనికుంట గ్రామ సర్పంచ్ రామాంజనేయులు ట్రాక్టర్‌ను గ్రామ అభివృద్ధి పనుల కోసం చేయాకుండా తన సొంత పనులకు ఉయోగిస్తున్నారని గ్రామస్తులు ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారు. తన సొంత పనులకు ట్రాక్టర్‌ను ఉపయోగించిన సర్పంచ్‌పై అధికారులు చర్యలు తీసుకోవాలని గ్రామస్తులు కోరుతున్నారు.

బాధ్యతగా పని చేస్తేనే అభివృద్ధి

- మున్సిపల్ చైర్మన్ నర్సింహులు

సమావేశంలో మాట్లాడుతున్న మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు

మహబూబ్‌నగర్‌టౌన్,డిసెంబర్ 22: ప్రతిఒక్కరూ బాధ్యతగా పని చేస్తేనే పట్టణాభివృద్ధి జరుగుతుందని మున్సిపల్ చైర్మన్ కేసీ నర్సింహులు అన్నారు. శుక్రవారం మున్సిపల్ సమావేశ మందిరంలో కౌన్సిల్ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా చైర్మన్ మాట్లాడుతూ ప్రతి వార్డులో జరిగే అభివృద్ధి పనులకు సంబంధించి వార్డు కౌన్సిలర్ దృష్టి తీసుకెళ్లాలని సంబంధిత అధికారులకు సూచించారు. పనుల విషయంలో నాణ్యత పాటించాలని, అధికారులు నిరంతరం పర్యవేక్షణ చేయాలన్నారు. జనవరిలో టెండర్లకు ఆహ్వానించాలన్నారు. అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్ మాట్లాడుతూ సమావేశంలో కౌన్సిలర్లు లేవనెత్తిన ప్రతి అంశాన్ని పరిశీలిస్తామన్నారు. సమావేశంలో మున్సిపల్ వైస్ చైర్మన్ తాటిగణేశ్, మున్సిపల్ కమిషనర్ ప్రదీప్‌కుమార్, కౌన్సిల్ సభ్యులు పాల్గొన్నారు.

వాడీవేడిగా కౌన్సిల్ సమావేశం..

హరితహారం, లీకేజీ తదితర అంశాలపై కౌన్సిల్ సమావేశం వాడీవేడిగా జరిగింది. బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ షబ్బీర్ అహ్మద్ మాట్లాడుతూ మిషన్ భగీరథ మరమ్మతుల పేరిట నిధులు దుర్వినియోగం అవుతున్నాయని, చేసిన మరమ్మతులు మళ్లీమళ్లీ చేస్తున్నారన్నారు. కౌన్సిలర్ స్వప్న మాట్లాడుతూ తన వార్డులో లీకేజీలు , మరమ్మతులు ఎక్కడ చేస్తున్నారో సమాచారం ఇవ్వటం లేదన్నాదన్నారు. కౌన్సిలర్ అంజయ్య మాట్లాడుతూ హరితహారం పేరిట నిధులు దుర్వినియోగం అవుతున్నాయని అన్నారు. నాలుగేళ్లలో మున్సిపాలిటీ ద్వారా రూ.18 కోట్లు ఖర్చు చేశారని, ముడా ద్వారా రూ.8 కోట్లు ఖర్చుచేశారన్నారు. దీనిపై చైర్మన్ తీవ్రంగా స్పందించారు. దుర్వినియోగం చేశారని ఆధారాలు లేకుండా మాట్లాడటం సరికాదన్నారు. కౌన్సిలర్ ఆనంద్‌కుమార్ మాట్లాడుతూ హరితహారం కింద మహబూబ్‌నగర్‌లో ఏం జరిగిందో తెలియాలన్నారు. మున్సిపాలిటీ నిధులు ఖర్చుచేసిన పనికి, మరో శాఖ నుంచి నిధులు డ్రా చేశారని ఆరోపించారు. ఎస్వీఎస్ మెడికల్ కళాశాల స్పాన్సర్ చేసిన వాటికి కూడా నిధులు డ్రా చేసుకున్నారన్నారు. బైపాస్‌లో ఒక ఈత చెట్టుకు రూ.6వేలు ఉంటే రూ.18వేలు, పోక చెట్టు రూ.3వేలు ఉంటే రూ.6,500 ఉందని ఆరోపించారు. చైర్మన్ స్పందిస్తూ ఆధారాలుంటే సమర్పించాలని సూచించగా, తమ వద్ద పూర్తి ఆధారాలు ఉన్నాయన్నారు. వీటన్నింటిపై విజిలెన్స్ విచారణకు సిద్ధమా అని ప్రశ్నించారు. ఆధారాలుంటే ఇవ్వాలని, ఎలాంటి విచారణకైనా తమకు అభ్యంతరం లేదని, చట్టాన్ని ఉల్లంఘించే ప్రసక్తేలేదని చైర్మన్ అన్నారు. అజెండాలో పేర్కొన్న పలు అంశాలపై సభ్యులు డీసెంట్ నోటీస్ ఇచ్చారు.

29లోపు ఎన్నికల ఖర్చుల వివరాలు అందజేయాలి

- రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు

అధికారులతో మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ మోహన్‌రావు

మహబూబ్‌నగర్, డిసెంబర్ 22: శాసనసభ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులంతా ఈనెల 29వ తేదీ నాటికి ఎన్నికల పూర్తిఖర్చులకు సంబంధించిన వివరాలను అకౌంట్లతో సహా సమర్పించాలని రెవెన్యూ అదనపు కలెక్టర్ ఎస్.మోహన్‌రావు అన్నారు. శుక్రవారం సమీకృత జిల్లా అధికారుల కార్యాలయ భవన సముదాయంలోని సమావేశ మందిరంలో ఇటీవల అసెంబ్లీ ఎన్నికల్లో పోటీ చేసిన అభ్యర్థులు, వారి ప్రతినిధులు అసెంబ్లీ నియోజకవర్గాల వ్యయ పరిశీలక బృందాలతో అకౌంట్ల సమర్పణకు సంబంధించి అధికారులతో సమావేశమై పలు సూచనలు చేశారు. ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ఈనెల 29న అభ్యర్థులు వారి ఖర్చులకు సంబంధించి పూర్తి వివరాలను తయారు చేసి ఎన్నికల సంఘానికి అందజేయాల్సి ఉన్నందున ఎన్నికల వ్యయ పరిశీలకుల సమక్షంలో వీటిని ఖరారు చేసి, ఈసీఐ వెబ్‌సైట్‌లో ఉంచుతామన్నారు. అభ్యర్థులు, ఖర్చుల వివరాలను, అకౌంట్లు సమర్పించకపోతే ఆరేండ్ల వరకు ఎన్నికల్లో పోటీ చేసేందుకు అర్హత కోల్పోతారని తెలిపారు. దీన్ని దృష్టిలో ఉంచుకొని అభ్యర్థులంతా ఫారం-1 నుంచి 5 వరకు, షెడ్యూల్ 1 నుంచి పదం 11 వరకు, చేసిన ఖర్చుల వివరాలను ఖాతాలతో సహా అందజేయాలని కోరారు. కార్యక్రమంలో మహబూబ్‌నగర్, జడ్చర్ల, దేవరకద్ర అసెంబ్లీ నియోజకవర్గాల్లోని పోటీ చేసిన అభ్యర్థుల ప్రతినిధులు, నియోజకవర్గం వ్యయ బృందం, జిల్లా వ్యయ నిర్వహణ నోడల్ అధికారులు, డీసీవో సుధాకర్, జిల్లా ఆడిటర్ అధికారి శ్యాంసుందర్‌ప్రసాద్, అభ్యర్థులకు సంబంధించిన ఖర్చుల సమర్పణలో సందేహాలను నివృత్తి చేశారు.

యువత దేశానికి వెన్నెముక

- అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్

మాట్లాడుతున్న అదనపు కలెక్టర్ శివేంద్ర ప్రతాప్, ఉత్సవాల్లో నృత్యం చేస్తున్న విద్యార్థులు

మహబూబ్‌నగర్‌టౌన్, డిసెంబర్ 22: యువత దేశానికి వెన్నెముక అని అదనపు కలెక్టర్ శివేంద్రప్రతాప్ అన్నారు. శుక్రవారం మహబూబ్‌నగర్‌లోని ఇండోర్ స్టేడియంలో నిర్వహించిన జిల్లా యువజన ఉత్సవాల కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. యువత చదువుపై దృష్టి పెట్టాలని, చదువుతో పాటు క్రీడల్లో రాణించాలని సూచించారు. మన కళలు, ప్రాచీన సాంప్రదాయ కళారూపాలు ఆయా దేశ, రాష్ట్ర, ప్రాంతాల గొప్పతనాన్ని తెలియజేస్తాయన్నారు. డీవైఎస్‌వో శ్రీనివాస్ మాట్లాడుతూ మొదటి స్థానంలో నిలిచిన వారు రాష్ట్రస్థాయి పోటీల్లో పాల్గొంటారని తెలిపారు. ఉత్సవాల్లో భాగంగా విద్యార్థులు, యువత చేసిన నృత్యాలు ఆకట్టుకున్నాయి. అనంతరం విద్యార్థులకు జ్ఞాపికలు అందజేశారు. కార్యక్రమంలో జిల్లా అధికారులు విజయ్‌కుమార్, యాదయ్య, కార్యాలయ సిబ్బంది విజయ్‌కుమార్ పాల్గొన్నారు.

బడా రైతులకే ప్రభుత్వ పథకాలు

- ప్రొఫెసర్ హరగోపాల్

సమావేశంలో పాల్గొన్న ప్రొఫెసర్ హరగోపాల్

మరికల్, డిసెంబర్ 22 : కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు అమలుచేస్తున్న పథకాలు బడా రైతులకే అందుతున్నాయని, సన్నకారు రైతులకు న్యాయం జరగడంలేదని ప్రొఫెసర్ హరగోపాల్ అన్నారు. శుక్రవారం మండల కేంద్రంలో శ్రీవాణి విద్యామందిర్ పాఠశాలలో నిర్వహించిన రైతు దినోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. రైతులు పండించిన పంటలకు గిట్టుబాటు ధర కల్పించాలని, అలాగే పేదలకు ఉచిత విద్య, వైద్య సేవలు అందించాలని డిమాండ్ చేశారు. అనంతరం మండలంలో వ్యవసాయం చేస్తున్న యువ రైతులను పాఠశాల యాజమాన్యం ఘనంగా సన్మానించింది. అంతకుముందు విద్యార్థులు చేసిన రైతు సాంస్కృతిక కార్యక్రమాలు ఆకట్టుకున్నాయి. కార్యక్రమంలో ప్రొఫెసర్ వనమాల, పాలమూరు అధ్యయన వేదిక కన్వీనర్ రాఘవాచారి, మండల వ్యవసాయ అధికారి శివకుమార్, గ్రామ సర్పంచ్ కస్పే గోవర్ధన్, యువక మండలి అధ్యక్షుడు రవికుమార్, కార్యదర్శి రాఘవేందర్, పాఠశాల కరస్పాండెంట్ వెంకటేశ్వర్లు, ప్రిన్సిపాల్ వినీతమ్మ, వివిధ గ్రామాల రైతులు పాల్గొన్నారు.

రీజినల్ ట్రైనింగ్ మేనేజర్‌గా అశోక్

మహబూబ్‌నగర్, డిసెంబర్ 22 : రీజినల్ సెంటర్ ఫర్ ట్రైనింగ్ మేనేజర్‌గా రిటైర్డ్ తాసీల్దార్ అశోక్‌కుమార్‌ను నియమిస్తూ కలెక్టర్ జి.రవినాయక్ శుక్రవారం ఉత్తర్వులు జారీ చేశారు. ప్రస్తుతం గోటూరి గోపాల్ రీజినల్ ట్రైనింగ్ మేనేజర్‌గా విధులు నిర్వహిస్తున్నప్పటికీ 12 ప్రోగ్రాములు చేయాల్సి ఉండగా, కేవలం ఆరు కార్యక్రమాలను మాత్రమే చేయడంతో బాధ్యతల నుంచి తొలగిస్తున్నట్లు తెలిపారు.

రాష్ట్రస్థాయి టోర్నీకి జిల్లా జట్లు

మహబూబ్‌నగర్ టౌన్, డిసెంబర్ 22: కామారెడ్డిలో నేటి నుంచి నిర్వహిస్తున్న అంతర్‌జిల్లా క్రాస్ కంట్రీ టోర్నీలో పాల్గొనే మహబూబ్‌నగర్ జిల్లా అండర్-16, 18, 20 బాల, బాలికల, మహిళ, పురుష జట్లు తరలివెళ్లాయి. ఈ సందర్భంగా శుక్రవారం జిల్లా కేంద్రంలో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో జిల్లా అథ్లెటిక్స్ సంఘం ప్రధాన కార్యదర్శి శరత్‌చంద్ర క్రీడాకారులను అభినందించారు.

సతాయిస్తున్న జూనియర్ అసిస్టెంట్

రాజాపూర్, డిసెంబర్ 22: మండల ప్రాథమిక ఆరోగ్యకేంద్రంలో జూనియర్ అసిస్టెంట్‌గా పనిచేస్తున్న యశ్వంత్ నిర్లక్ష్యం వ్యవహరిస్తూ, రికార్డులు పంపడానికి ఇబ్బందిపెడుతున్నాడని ఏఎన్‌ఎం షమీమ్ ఆరోపించారు. శుక్రవారం ఆరోగ్య కేంద్రంలో ఆవేదన వ్యక్తం చేశారు. వచ్చే ఏడాది మార్చి 24న తన ఉద్యోగ విరమణ ఉన్నందున పెన్షన్ పొందడం కోసం రికార్డులను ఆరోగ్య శాఖకు పంపాల్సి ఉందని, ఈ నేపథ్యంలోనే పదే పదే వేడుకున్నా పట్టించుకోవడంలేదని తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

EMI PLOTS

★EMI Plots in Jadcherla MUDA Approved Layout. గజం: 8,000/- రూ.లకే, 100 పడకల ప్రభుత్వ హాస్పిటల్‌కి అతి చేరువలో, నెలసరి వాయిదా పద్ధతిలో 10,000/- రూ.లకే ప్లాట్లు పొందవచ్చు. స్పాట్ రిజి||. 7780483434.
NT-314492

PLOT FOR SALE

★మహబూబ్‌నగర్ to నాగర్‌కర్నూల్ హైవే ఫేసింగ్ 300 ఎకరాల డిటిసిపి అప్రూవల్ లేఔట్‌లో 99 నెలల EMI ఫెసిలిటీ కలదు. Marketing Executives కావలెను. Cont: 9133399095
NT-320376

WANTED

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024, 9640400073.
NT-314374

ప్రకటన

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

To Book your Classified
4 lines Advt
Rs. 200/- Only (B/W)
Additional Line
50/- Only
For Advertisement Enquiry
Please Contact...
9182777641
9182777654
9182777794